17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం | 6 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8

# పరిగి మున్సిపల్ అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డి

3 లో



సమావేశంలో మాట్లాడు తున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.

### పారదర్శకంగా ఈవీఎం యంత్రాల

# ఎఫ్.ఎల్.సి నిర్వహణ

● మొదటి స్థాయి పరిశీలనలో జాగ్రత్తగా ఉండాలి ● ఈవిఎమ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 05): వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్లకు సంబంధించి మొదటి స్థాయి పరిశీలన (ఫస్ట్ లెవల్ చెకప్ ఎఫ్ఎల్సీ) క్షుణ్ణంగా చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫస్ట్ లెవల్ చెకప్ (ఎఫ్ఎల్సీ)ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీ ఎమ్), వీవీ ప్యాట్లకు మొదటి విడత తనిఖీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మొదటి విడత తనిఖీలో ఈవీఎమ్లు పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఫస్ట్ లెవల్ చెకప్ కార్యక్రమాన్ని సోమవారం (నేటి) నుంచి ఈనెల 14వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో సోమవారం నుంచి మొదలుకొని ఈనెల 14వ, తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవీఎమ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సీ) నిర్వహించడం జరుగుతుందని ఈ విషయంలో ఈవీఎమ్లపై ఎలాంటి అనుమానాలకు చోటు లేకుండా ప్రక్రియ జరుగుగుతుందని మిగతా 3లో



శామీర్పేట్‌లో గుట్ట చప్పుడు కాకుండా కొనసాగుతున్న

# అక్రమ నిర్మాణాలు

## దాదాపు 12 ఎకరాలలో నిర్మాణాలు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05) :మూడు చింతల పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్పంచుల పదవీకాలం పూర్తయిపోయి ప్రత్యేక అధికారులు వచ్చినా, అక్రమ నిర్మాణాలను నివారించటంలో పూర్తిగా విఫలమవుతున్నారననే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎం దత్తత మండలం మూడుచింతలపల్లి, కొల్తూరు గ్రామంలో అక్రమ భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నా, అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదని,



మిగతా 3లో

● కబ్జా కోర(రు)ల నుండి ప్రభుత్వ భూములు కాపాడండి ● ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ సమర శంఖం ● తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు

# ప్రభుత్వ భూమిని కాపాడండి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా కాపాడాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో ఫిర్యాదు చేశామని తెలిపారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నంబర్ 1,10, 11 లలో ప్రభుత్వ భూమి కబ్జాలకు గురయ్యాయని, కంచ చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నడుము బిగించి పర్వతపూర్ స్మశాన వాటిక డంపింగ్ యార్డులకు కేటాయించిన సర్వే నం 1,10, 11 లలో గల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయని తెలుపుతూ ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీ నాయకులతో కలిసి తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశామని తెలిపారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను పరిరక్షించి భావితరాలకు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, హిందూ, ముస్లిం,క్రిస్టియన్ మైనార్టీ నాయకులతో కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసామని, త్వరలోనే కబ్జాకు గురైన భూములపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తుంగతుర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ముదిగొండ రమేష్,మజర్, నాగరాజు, యాసారం నగేష్, వంగూరి పరమేష్, ఉదయ్ రాజ్ గౌడ్,అమర్, కరీం క్రిస్టియన్ ముస్లిం కమిటీ సభ్యులు చార్లెస్, జాకిర్ హుస్సేన్,



హసన్ చాచా, రంగా రావు పాల్గొన్నారు.

## గద్దర్ సంస్కరణ సభకు విరాళం అందించిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ లో ఈనెల 26న నిర్వహిస్తున్న ప్రజాకవి గద్దర్ సంస్మరణ సభకు సోమవారం తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి 30 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంస్మరణ సభకు రావాలని ఆశాదీప్ రెడ్డి ని ఆహ్వానించారు, ప్రజా కవి గద్దర్ కు కాంగ్రెస్ పార్టీతో ఉన్న సంబంధాన్ని ఆశాదీప్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్, సైదుల్ యాదవ్, అబ్దుల్, శేఖర్, మాలిక్, అంజి, తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి

### - జిల్లా ఇంచార్జీ ఎస్పీ రితిరాజ్



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్** : ఫిర్యాదు దారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఇంచార్జి ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమ వారం జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్.పి రామదాసు తేజోవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి మొత్తం 02, భూ తగాదా ఫిర్యాదులు 02 అందినట్లు తెలిపారు.

## కన్వకేషన్ న్యాక్‌లకు ఆమోదం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్** : సోమవారం హైదరాబాద్ లో ఉన్నత విద్యమండలి కాన్ఫరెన్స్ యందు పాలమూరు యూనివర్సిటీ ఈసీ మీటింగ్ నిర్వహించారు. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఉపకులపతి ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్, ఓఎస్డీ వీసీ డా మధుసూదన్ రెడ్డి, ఈసీ మెంబెర్స్ డా కిషోర్, డా నూర్ జహాన్, డా జగదీష్, డా చందోజీ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఈసీ మీటింగ్ లో పలు అభివృద్ధి పనులతో పాటు కన్వకేషన్,న్యాక్ ఆ క్రిడేషన్ మరియు రిజిస్ట్రార్ నియామకం అప్రూవల్ మొదలగు అంశాలు ఈసీ మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకున్నామని వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్ తెలిపారు.

## దేవరకద్ర నూతన ఎస్సైగా డి నాగన్న

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్** : దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న వనపర్తి జిల్లా రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై డి. నాగన్న, సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. దేవరకద్రలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి వెంకటేష్ మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలానికి బదిలీ పై వెళ్లారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై డి నాగన్నకు స్థానిక పోలీస్ సిబ్బంది ఎస్ఐకి పూల మొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వివిధ ప్రాంతల నుండి ఆసరా పెన్షన్లు 2 ,భూ సమస్యలపై మరియు ఇతర సమస్యలకు సంబంధించి 55, మొత్తం 57 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 500 కోట్ల ప్రభుత్వ భూమికి ఏసురు



- కాందిశీకుల భూమి.... మరోసారి కబ్జా
- నాడు ప్రధాని మోడీ జోక్యంతో.....ఆగిన అక్రమ దందా
- నేడు దొడ్డిదారిన అదే భూమికి....మళ్లీ అనుమతులు
- 9 ఏండ్లకు మళ్లీ ల్యాండ్ మాఫియా అక్రమ దందా.... షురూ
- లే అవుట్ అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్ కు.... నేనుసైతం ఫిర్యాదు
- కాందిశీకుల భూమిని కాపాడే వరకు పోరాడుతా - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో 500 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ల్యాండ్ మాఫియా ప్రయత్నాలను ప్రారంభించిందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మహబూబ్ నగర్ పట్టణం రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా 25 ఎకరాల ప్రభుత్వ భూమి, కాందిశికుల భూమిని మరోసారి కబ్జా చేసేందుకు ల్యాండ్ మాఫియా ప్రయత్నిస్తుందని జిల్లా కలెక్టర్ రవి నాయక్‌కు సోమవారం ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో ఈ అక్రమ దందాకు తెరలేపిన ల్యాండ్ మాఫియా, అప్పట్లో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి సదరు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిందని ఆయన అన్నారు. ఈ ల్యాండ్ మాఫియా కబ్జాలపై 2017లో తాను అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్, రాష్ట్ర రెవెన్యూ శాఖ అధికారులతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పిర్యాదు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రధానమంత్రి కార్యాలయం పద్మ అనే డిప్యూటీ సెక్రటరీని ఈ విషయంపై పూర్తి విచారణ జరపాలిసిందిగా ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్ ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఈ యొక్క భూమి ప్రభుత్వ భూమి అని, ఏవ్వక్యూ ప్రాపర్టీ అని, నిర్ధారణకు వచ్చారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ యొక్క ప్రభుత్వ భూమి కబ్జా గురైందని ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవిన్యూ శాఖకు, డిటిసిపికి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు కలెక్టర్ రోనాల్డ్ రోస్ నివేదిక పంపినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ నివేదికలో మున్సిపల్ అధికారులు పాత్ర స్పష్టంగా ఉందని మున్సిపల్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ సిఫార్సు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. ఇదిలా ఉంటే 2016 నుండి 2018 వరకు ఆగిన సదరు ల్యాండ్ మాఫియా 2021లో మళ్లీ అడ్డదారిన ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. టీఎస్ బైపాస్ పేరిట దొడ్డి దారిన తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి, తిరిగి ఆ భూమిని కబ్జా చేసేందుకు 2021 డిసెంబర్ మాసంలో మున్సిపల్ లేఔట్ ని పొందినట్లు ఆయన తెలిపారు. గతంలో కలెక్టర్ రోనాల్డ్ రోస్ ఈ భూమి ప్రభుత్వ భూమిని కాందిసీకుల భూమి అని నివేదిక సమర్పిస్తే, ఇటీవల వచ్చిన మరో కలెక్టర్ ఇదే భూమికి లేఔట్ పర్మిషన్ ఇస్తూ ల్యాండ్ మాఫియా కు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించారని ఈ సందర్భంగా ప్రవీణ్ ఆరోపించారు. తొమ్మిదేళ్ల తర్వాత ల్యాండ్ మాఫియా దొడ్డిదారిన మళ్లీ లేఔట్ పర్మిషన్ పొందడంపై ప్రవీణ్ ఆందోళన వ్యక్తం చేశరు. ఈ నేపథ్యంలోనే సోమవారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ కలిసి ఈ ల్యాండ్ మాఫియా కు సంబంధించి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రవి నాయక్ ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతానని, అక్రమమని తెలితే లేఔట్ ను రద్దు చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ అక్రమ లేఔట్ ను రద్దుచేనుపక్షంలో న్యాయ పోరాటాన్ని చేస్తానని, అవసరమైతే హైకోర్టులో ఈ విషయమై ప్రజా ప్రయోజన వాజ్యం పిల్ దాఖలు చేస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ కబ్జాపై రెవిన్యూ శాఖ అధికారులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ల్యాండ్ మాఫియా పై కూడా స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు. కాందిసీకుల భూమిని కబ్జాకోరాల నుంచి విడిపించడంతోపాటు, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు న్యాయ పోరటం కొనసాగిస్తానని ఈ సందర్భంగా దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్** : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలలో రెండు స్థానాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోనికి రావడానికి ప్రతీ కార్యకర్త 10 సంవత్సరాలుగా పోరాటాలు చేసినట్లుగానే, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, బూత్ కమిటీ సభ్యులు సిద్ధంగా ఉండాలని, ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థులు పార్టీ కోసం పనిచేయాల్సిం దేనన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల భాగంగా ఆరు గ్యారంటీలను కూడా త్వరలో అమలు చేస్తారని, రెండు నెలల ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ప్రతిపక్షాల విమర్శలను కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ అన్ని విభాగాల నాయకులు విధిగా ఖండించాలన్నారు, బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతిభ్రమించినట్లుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు, అవినీతి బిఆర్ఎస్ పార్టీని పాతరపెట్టిన మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు, 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చారని సాగనంప సమయం ఆసన్నమైంద న్నారు, పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## నేషనల్ హైవేను మంజూరు చేయాలని నేషనల్ హైవేస్ సెక్రటరీకి ఎమ్మెల్యే వినతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్** : గద్వాల మీదుగా నేషనల్ హైవేను మంజూరు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి నేషనల్ హైవేస్ సెక్రటరీ అనురాగ్ జైన్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గం గుండా వెళ్లే జాతీయ రహదారి 44 నుండి 167 ఎర్రవల్లి చౌరస్తా నుండి రాయచూర్ వరకు వెళ్లే 70 కి.మీ రహదారిని నాలుగు లైన్లతో మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారి ఏర్పాటుతో గద్వాల జిల్లాకు మూడు రాష్ట్రాలకు సులువుగా అనుసంధానం ఏర్పడుతుందని అభివృద్ధికి తోడ్పాటు ఏర్పడుతుందని నేషనల్ హైవేస్ సెక్రటరీకి వినతిపత్రం ద్వారా కోరారు. ఇందుకుగాను సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ప్రతి కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం!

### - జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు యస్.రాజేందర్ రెడ్డి




**నారాయణపేట, మేజర్ న్యూస్:** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క వర్గాన్ని విస్మరించలేదని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలో విస్తృత స్థాయి సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి చేయడం గురించే ఆలోచించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలేదు హామీల అమలు కావాలంటే ఎంపి సీట్లు గెలిపించాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని రెండు నెలలు గడిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలే తరిమికొడతారు, కాంగ్రెస్ దొంగ బుద్ధి ప్రజలకు అర్థం అయిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అండగా వుంటానని తెలిపారులిఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ సభ్యుడు మాన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మక్తల్ చిట్టెం రాంమోహన్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి, దేవరకద్ర మాజీ శాసనసభ్యులు అలా వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ సేవలు మరువలేనివి

● సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఘన సన్మానం
● బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశ్ పటేల్

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశ్ పటేల్ అన్నారు మండల కేంద్రంలో సర్పంచ్ నవ్వా నరసింహారెడ్డి వార్డు సభ్యులకు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నవ్వా నరసింహారెడ్డి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూసానని తెలిపారు. గ్రామ ప్రజలతో తనకు గొప్ప బంధం ఏర్పడిందని అన్నారు. గ్రామ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పటేల్ మాట్లాడుతూ... సర్పంచుల పదవి కాలం ముగియడంతో గడిచిన ఈ ఐదు సంవత్సరాల్లో గ్రామ పంచాయతీలో నెలకొన్న ప్రతి సమస్యను సమర్థవంతంగా పరిష్కరించారని అన్నారు. గ్రామాల్లో మీరు చేసిన సేవలు చెప్పలేనివి అని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలో ప్రతి



ఇంటికి ప్రతి ఒక్కరికీ అందజేసినట్లు తెలిపారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని, ఉజ్వల గ్యాస్, గరీబ్ కళ్యాణ్ రోజ్గార్ అభియాన్, పిఎమ్ కిసాన్, జల్ జీవన్, ఆయుశ్మన్ భారత్, డిజిటల్ ఇండియా, పిఎమ్ ఆవాస్ యోజన, ఉచిత రేషన్ లాంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లడం లో మీ పాత్ర మరువ లేనిది కొనియాడారు మునుముందు మీరు మరెన్నో రాజకీయ పదవులు అనుభవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సల్మాతాజుద్దీన్, మాజీ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి మధుసూదన్ రెడ్డి, జర్నలిస్టు రమేష్, సుభాన్, పాండు, సత్యనారాయణ, రాజు, శేఖర్, విజయ్ ,కొండపల్లి రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మున్సిపల్ అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 05): పరిగి మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి మున్సిపల్ సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. పరిగి మున్సిపల్ పట్టణంతోపాటు నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందబోతుందన్నారు. త్వరలో పరిగి పట్టణ రూపురేఖలు మారలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. త్వరలో రైల్వే లైన్ పనులు ప్రారంభం కానున్నాయని అదేవిధంగా నేవీ రాడార్ ప్రాజెక్ట్ కూడా మన ప్రాంతానికి రావడం వల్ల మన ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలో అవసరమైన నిధులు కేటాయించడానికి ముందు ఉంటానని పేర్కొన్నారు గతంలో పెండింగ్ ఉన్న బిల్లులను కూడా చెల్లించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు అదేవిధంగా పరిగి పట్టణంలో సేవాలాల్ భవనం నిర్మాణ ఏర్పాటు కోసం స్థలం పరిశీలించి నివేదిక అందిస్తే భవన నిర్మాణం కూడా నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు.

# పట్టణ అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేయాలి

● పరిగి మున్సిపల్ చైర్మెన్ ముకుంద అశోక్



పరిగి ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పరిగి మున్సిపల్ చైర్మెన్ ముకుంద అశోక్

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 05): పరిగి పట్టణ అభివృద్ధికి రూ.30 కోట్లు నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని కోరుతూ పరిగి మున్సిపల్ చైర్మెన్ ముకుంద అశోక్ కుమార్ సోమవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేకు విన్నవించారు. మున్సిపల్ భవన నిర్మాణం కోసం రూ.5కోట్లు పట్టణ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిల్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ బ్లాక్ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ

● మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): రూ.16కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ నగర్ దగ్గర గల నూతన వంద పడగల ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తూ 50 పడకలతో నూతనంగా నిర్మించనున్న క్రిటికల్ కేర్ బ్లాక్ ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమాన్ని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ జెడ్పిటిసి ముక్తాహర్ షరీఫ్, కౌన్సిలర్లు మురళి, వేణుగోపాల్ రెడ్డి, కొండేటి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మాలే లక్ష్మణ్, మొయుల రాజ్ కుమార్, హసిబ్, యాదగిరి, అడ్వకేట్ శంకర్, సర్రాజ్, ఫరూక్, సరాపు సాయి కృష్ణ, మల్లికార్జున్ గౌడ్, చందు, హాస్పటల్ సూపరిడెంటెండ్ రామచంద్రయ్య, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ జీవరాజ్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పారదర్శకంగా ఈవిఎం యంత్రాల

# ఎఫ్.ఎల్.సి నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన (ఎఫ్ఎల్సీ) జరిపేందుకు ఈసీఐఎల్కు చెందిన 26 మంది సాంకేతిక నిపుణుల బృందం జిల్లాకు చేరుకుందని ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగు తుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎమ్)లకు సంబంధించి పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ. తప్పకుండా ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అంతకు ముందు. జిల్లాలోని ఉప్పల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల గోడౌన్లను కలెక్టర్ గౌతమ్, ఆయా రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అందులోని ఈవీఎమ్లు, యంత్రాలను పరిశీలించారు. జిల్లాలోని కూకట్పల్లి, మేడ్చల్ శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్షన్ పిటిషన్ ఉండటం వల్ల గోడౌన్లను తెరవలేదని కలెక్టర్ గౌతం స్పష్టం చేశారు.

### శామీర్పేటలో గుట్ట చప్పుడు కాకుండా కొనసాగుతున్న

# అక్రమ నిర్మాణాలు

మొదటి పేజీ తరువాయి

నిబంధనలకు పాతరేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నెంబర్.412, 414,423లో దాదాపు 12 ఎకరాల లో అక్రమ నిర్మాణా లు చేపడుతుంటే, అవినీతి ఏ స్థాయిలో జరిగి ఉంటుందో అర్థమవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు గ్రామపంచాయతీ ఆదాయా నికి గండి కొడుతున్నారని అన్నారు. అధికారులు కేవలం నోటీసులు జారీ చేశాను అనే ఒక పదం వాడడం గమనార్హం. ప్రజా ప్రతినిధులే భాగస్వాము లుగా అక్రమ నిర్మాణాలు చేయబడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెచ్ఎండిఏ టెక్నికల్ అనుమతి తీసుకున్న తర్వాతే నిర్మాణాలు కొనసాగించాల్సి ఉంది. కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు భారీగా ముడుపులు చెల్లిస్తూ నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణదారులు అధికారులను ప్రసన్నం చేసుకోవడం కారణంగానే గ్రామ పంచాయతీ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ కట్టడాలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ఎంపిపల్లి ఎంపీటీసీ సునీత:...**

గతంలో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఉన్నతాధి కారుల ఆదేశాలు రాగానే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రేపు వికారాబాద్‌కు ఎమ్మెల్సీ కవిత రాక

● బిసి సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం
● టిఎస్ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): వికారాబాద్ జిల్లా కేంద్రానికి బుధవారం ఎమ్మెల్సీ కవిత వస్తున్నట్లు టిఎస్ఈడబ్ల్యుఐడిసి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ తెలిపారు. బీసీ సమస్యల పరిష్కారం కోసం రేపు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని, ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ప్రతిష్టపన చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల గణన చేపట్టి బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని,బీసీలు అన్ని విధాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీలకు అతీతంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, నాగేందర్ గౌడ్,పెద్ది అంజయ్య, దేవదాస్ తదితరులు ఉన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డిని పదవి నుండి బర్తరఫ్ చేయాలి

**డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండిగల ప్రసాద్ గౌడ్**

కీసర,మేజర్ న్యూస్: దమ్మాయి గూడ మున్సిపల్‌లో అక్రమ లేఅవుట్ మరియు అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తునందున వెంటనే పదవి నుండి వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండిగల ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. మాదిరెడ్డి నరేందర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి దమ్మాయిగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా తన పదవిని అడ్డుపెట్టుకొని మున్సిపాలిటీలో అక్రమ లేఅవుట్ మరియు అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నాడని తీవ్ర ఆరోపణలు చేశాడు. అక్రమ ధనార్జన ధ్యేయంగా దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు. దమ్మాయిగూడ సర్వే నంబర్ 465 లో 2 ఎకరాల 4 గుంటలు కాగ దానిని 1985 లోనే లేఅవుట్ చేశామంటూ 2019 లో మళ్ళీ దొంగ సంతకాలు పెట్టి చేసారంటున్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం తమ ప్రభుత్వము ఉందని అక్రమ కట్టడాలను విచ్చలవిడిగా అక్రమ ధనార్జన ధ్యేయంగ దౌర్జన్యాలు దిగడం జరిగిందన్నారు. ఆ లేఅవుట్ చేయబడ్డ భూమిపై 2021 సంవత్సరం వరకు తను వ్యవసాయ భూమే అంటూ రైతుబంధు పొందడం జరిగిందని ఇదంతా తన పదవిని అడ్డు పెట్టుకొని తనకు ప్రభుత్వము కల్పించిన అధికారాని దుర్వినియోగము పరిచడమే అవుతుందంన్నారు. అక్రమాలకు, అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్న వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిపై తక్షణమే విచారణ చేసి అనర్హుడిగా ప్రకటించాలంటు హైకోర్టులో కూడ రిట్ వేయడము జరిగిందన్నారు. పిల్ నంబర్ 166/2020 హైకోర్ట్ కూడ అధికా రులను ఆ లేఅవుట్లో ప్రభుత్వ పరంగ ఎలాంటి అభివృద్ధి పనులు కూడ చేయకూడదు అని ఆదేశించ డము జరిగిందన్నారు. అయిన తన అధికార అహంకారంతో రోడ్లు మరియు విధ్యుత్ మరియు డ్రైనేజ్ పనులు కోర్టు ఆర్డర్ ను దిక్కరించి మరి అక్రమాలు జరిపారని తెలియజేశారు. కోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను కూడ దిక్కరించడం గత ప్రభుత్వ హయాంలో తనకు దగ్గరి బంధువు అయిన మాజీ మంత్రి మల్లారెడ్డి పదవిని అడ్డుపెట్టుకొని అధికారులను బెదిరించడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వము మారినందున తమరు అతనిపై, ఆ భూమిపై విచారణ జరిపి వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలని అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండిగల ప్రసాద్ గౌడ్ కోరుతున్నారు.



# సేవాలాల్ మహారాజ్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



కాంగ్రెస్ కొడంగల్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డితో శ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ నూతన ఉత్సవ కమిటీ సభ్యులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 5): శ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ నూతన ఉత్సవ కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సన్మానించారు. సోమవారం హైదరాబాద్‌లో తన నివాసంలో శ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ కమిటీ అధ్యక్షుడు శివరాంచౌహాన్, ఉపాధ్యక్షులు అనిల్ నాయక్, డాక్యానాయక్, ప్రధాన కార్యదర్శులు శంకర్ నాయక్, తార్యానాయక్, కోశాధికారి దత్తునాయక్‌లను శాలువాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా నూతన ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 15న కొడంగల్ నియోజకవర్గంలో జరిగే సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డిని ఆహ్వానించినట్లు తెలిపారు.

## నాగారం బిఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై

# కలెక్టరేట్‌లో అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం అందిస్తున్న కౌన్సిలర్లు.



కీసర,మేజర్ న్యూస్:గత నాలుగు సంవత్సరాలుగా తమ వార్డులలో ఎటువంటి అభివృద్ధి జరగలేదంటు చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్‌లపై అవిశ్వాసం నాగారం మున్సిపల్ కౌన్సిలర్లు ప్రకటించారు. చైర్మన్, వైస్ చైర్మన్లు వారికి అనుకూలంగా ఉన్న వారికే నిధులు విడుదల చేస్తున్నారని కేవలం పదవులు అనుభవించడానికే ఉన్నారు తప్ప ప్రజలకు మాత్రం ఎటువంటి సేవలు అందించలేదని ఆరోపిస్తున్నారు. తమ వార్డులను గాలికి వదిలి వారి వార్డులలో మాత్రం అన్ని వసతులు ఏర్పాటు చేసుకున్నారని వారి ఒంటెద్దు పోకడకు అవిశ్వాసంతో ఆనాకట్ట వేస్తామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీకి సంబంధించి 20 మంది కౌన్సిలర్లలో 14 మంది కౌన్సిలర్లతో జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానా పత్రం అందజేశారు. ఆ 14 మంది కౌన్సిలర్లలో 3 కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, 1 బీజేపీ పార్టీ కౌన్సిలర్లు కాగ మరో 10 మంది బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ
- ప్రజావాణికి 125 ధరాఖాస్తులు



ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి05):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజా సమస్యలపై 125 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు మోటర్ సైకిల్ వేలంపాట

**ఎక్సైజ్ సీఐ సహదేవుడు**



మొమిన్‌పేట్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): నేడు టివిఎస్ జుపిటర్ వాహనం వేలం నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ సహదేవుడు తెలిపారు. మొమిన్‌పేట్‌లో ఎక్సైజ్ జిల్లా అధికారి ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి**



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 05): గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మాదారం, మరిపల్లిగూడ, ఎదులాబాద్ గ్రామాలలో జడ్పీ నిధులతో చేపట్టిన వివిధ పనులకు ఆయన ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తో కలిసి సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రెడ్డి, ఎంపీఓ నందకిషోర్, నాయకులు అంజిరెడ్డి, కందుల కుమార్ బొక్క ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, సాయిలు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి బావిలో పడి వ్యక్తి మృతి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): దోమ మండల పరిధిలోని కొండయి పల్లిలో నీటి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా, దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ ఐ రవి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండయి పల్లి గ్రామానికి చెందిన ఉడుము వెంకటయ్య తండ్రి చిన్నయ్య మద్యపానం తాగి నడుచుకుంటూ వస్తుండగా కాలుజారి బురదలో పడిపోయాడు. అట్టి బురదను శుభ్రం చేసుకోవటానికి వ్యవసాయ పొలంలో బావిలోకి దిగి బురదను కడుగుతుండగా ప్రమాదవశత్తు కాలు జారి బావిలో పడినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనార్టీ విద్యా సంస్థల్లో ప్రవేశానికి

# దరఖాస్తుల గడువు పొడగింపు

**★ జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారిణి సుధారాణి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి05): వికారాబాద్ జిల్లాలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాల 2024–25 సంవత్సరానికి గాను 5, 6, 7, 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను విద్యార్థుల ప్రవేశ దరఖాస్తు చేసుకోవ డానికి ఫిబ్రవరి 15వ తేదీ వరకు పొడగిం చడం జరిగిందని జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారిణి సుధారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మైనారిటీస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# తెలంగాణలో కులగణనకు క్యాబినెట్ ఆమోదం

● హర్షం వ్యక్తం చేసిన బిసి సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05)ః బీసీల జీవితకాల వాంఛ అయిన కులగణనకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలపడంతో సంతోష వ్యక్తం చేసిన యాలాల మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేమెంతో మాకంత అనే నినాదాన్ని నిజం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొప్పదని అన్నారు. అణగారిన వర్గాల ఆకాంక్షలు నెరవేరాలంటే జనాభా లెక్కలు తేలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీలు అంటే వెనుకబడిన కులాలు కాదని దేశానికి రాష్ట్రానికి వెన్నుముక్క లాంటివారు అని పేర్కొన్నారు.1931 లో బ్రిటిష్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కులాల వారిగా జనగణన నిర్వహించారు. ఇప్పటికీ నాటి లెక్కలు ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వాలు పాలసీలకు రూపకల్పన నిర్ణయాలు జరుగుతున్నాయి. ప్రభుత్వము వద్ద రాష్ట్ర ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతుల పై ఖచ్చితమైన సమాచారము అందుబాటులో ఉంటే వాటికి అనుగుణంగా ఉత్తమ విధానాలు రూపకల్పన నిర్ణయాలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు అందుకే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అక్రమ ఇసుక తరలింపు చేస్తున్నా వారిపై కన్నెర్ర

● రెండు ట్రాక్టర్‌లు పట్టివేత

● టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి




తాండూరు మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 05)ః ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక బాకసురులపై తాండూరు టౌన్ పోలీస్ లు కన్నెర్ర చేస్తున్నరు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రని తరచుగా విమర్శలు రావడంతో ఎట్టకేలకు ఇటీవలనే తాండూరు టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్ ఇసుక అక్రమ రవాణా బ్రేక్ కు నడుం బిగించారు. ఇందులో భాగంగానే సోమవారం నాడు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఖాంజపూర్ గ్రామ కాగ్న నది నుంచి ఇసుకను తరలిస్తుండగా రెండు ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్‌కు తెచ్చి ట్రాక్టర్‌ల డ్రైవర్స్ అయిన సోమ నాయక్, శ్రీకాంత్ లాపై కేసులు నమోదు చేశారు. వారం రోజులోనే పలు చోట్ల ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్నారు. అక్రమ ఇసుక మాఫియా పై సిఐ సంతోష్ కుమార్ కొరడా దులిపించడంతో పలువురు శబాష్ పోలీస్‌లని అంటున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే వాహనాలను సీజ్ చేస్తాం అని సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా అక్రమ రవాణాకు స్వప్తి పలుకాలని ఆయన అన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ కృషి

– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 05) : మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి 15వ వార్డు గణేష్ నగర్‌లో మున్సిపాలిటీ సాధరణ నిధులు దాదాపు 12లక్షల 20వేలతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను సోమవారం చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. నిర్ల క్ష్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, ఏఈ నరేష్, నాయకులు అబ్బవతిని నరసింహ, బాలరాజు, డా.లక్ష్మణ్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ చారి, వర్క్ ఇన్స్పెక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణతోనే వ్యాపారం ముందుకు సాగుతుంది

● పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



ఏఆర్‌కే ఏజెన్సీ షాప్ ని ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః ప్రజాదరణతోనే వ్యాపారం ముందుకు సాగుతుందని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ విహారికా కాలనీ యందు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఆర్ కే ఏజెన్సీ (స్టీల్–సిమెంటు) షాపును మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ తో కలిసి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నాయకులు బండారి రవీందర్,జావిద్ ఖాన్, విహారికా కాలనీ అధ్యక్షులు సంగెపాక సుధాకర్, దంతూరి వెంకటేష్ గౌడ్ షాపు నిర్వాహకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై ఫిర్యాదు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 5): సీఎం రేవంత్‌రెడ్డిపై చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్, జీ.రాము, జె. క్రిష్ణంరాజు, ఎన్.దస్తప్ప, అరబ్ రమేశ్, లక్ష్మణ్ తదితరులు ఎస్సై భరత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎలను, పిఆర్‌సి ప్రభుత్వం ప్రకటించాలిః తపస్ దోమ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05)ః గత ప్రభుత్వం అక్టోబర్ 2023 నా 6 నెలల కాలవ్యవధి లో పి ఆర్ సి నివేదిక ఇచ్చే విధంగా ఇద్దరు వ్యక్తులతో కమిటీ ఏర్పాటు చేసింది . తక్షణం 5% ఐర్ ఇచ్చేవిధంగా ప్రకటన చేసింది . కానీఈ ప్రభుత్వం ఎన్నికల ముందు తక్షణం డి ఏ ఇచ్చి వెంటనే పి ఆర్ సి ప్రకటిస్తాం అని చెప్పి ఉధ్యోగ ఉపాధ్యాయుల మద్దతు తో గెలిచి ఇప్పటి వరకుడి ఏ పై ఎటువంటి ప్రకటన చేయలేదు . ప్రభుత్వం వెంటనే డి ఏ ఇవ్వాలని తపస్ దోమ మండల అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం మద్దతుతో గెలిచి ఉద్యోగులకు రావలసిన డీఎలను ఇయ్యకుండా ఉద్యోగులను మోసం చేస్తుందని వారు అన్నారు. కావున డిఎ లను వెంటనే ప్రకటించాలని వారు కోరారు.

## శుభ కార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 5): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కుంచం బిచ్చయ్య సునిత 25వ వివాహ వార్షికోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. సోమవారం గ్రామంలో జరిగిన వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 5): కొడంగల్ మండలంలోని 126 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కుంచారం వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు అందించారు. కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్, అన్నారం, అప్పాయిపల్లి, చిన్ననందిగామ, చిట్లపల్లి, ఇందనూర్, కస్తూర్‌పల్లి, కొడంగల్, నాగారం పర్సాపూర్, పెద్దనందిగామ, రావులపల్లి, రుద్రారం, టేకుల్‌కోడ్, ఉడిమేశ్వరం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.1,25, 89, 616 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శృతి, సీనియర్ అసిస్టెంట్ రామచందర్‌రావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది గోపాల్, నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కేంద్రంలో జాగృతి అఖిల పక్షం సమావేశం

● ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాక



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05)ః వికారాబాద్ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశంలో బిసిలకు గౌలిగర్ ఫంక్షన్ హాల్ లో నాగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొంటారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహ ఏర్పాటు ఎమ్మెల్సీ కవిత సమావేశంలో దిశా నిర్దేశం చేస్తారు. బిసిలకు సంబందించిన అన్ని విషయాలు చర్చలు కొనసాగుతాయి. కావున జిల్లా కుల సంఘాల నాయకులు యాలాల తాండూర్ మండలం, పట్టణ, వివిధ కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని జాగృతి కన్వీనర్ దత్తాత్రేయ రావు అన్నారు.

## అంత్యక్రియలకు ఎస్‌కెఆర్ ట్రస్టు ఆర్థిక సహాయం



మర్పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః మర్పల్లి మం డలం బూచన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మ్యాతరి రామప్ప మరణించిన విషయ ం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్.కొండల్ రెడ్డి మృతుని అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ చేతుల మీదుగా అందజేశారు.

# జిల్లా గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**● వికారాబాద్ జిల్లాలో భాషా సాహిత్య రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తాం ● జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ● వికారాబాద్ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని కలెక్టర్‌కు అందజేసిన పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి05):వికారాబాద్ జిల్లాలో భాషా సాహిత్య రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఇటీవల ప్రచురించిన వికారాబాద్ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య సోమవారం కలెక్టర్ కు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అత్యంత క్రియాశీలంగా సాగుతున్నామని, ఇకపై భాషా సాహిత్యాలకు కూడా తగిన ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ఇప్పటివరకు పూర్వపు రంగారెడ్డి జిల్లాలో భాగంగా ఉన్న వికారాబాద్ జిల్లా ఈనాడు అన్ని రంగాల్లో తన ప్రతిభను చాటుకుంటున్నదని, ఈ అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రచురించిన గ్రంథాన్ని అందరికీ అందించే ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ జిల్లా గొప్పదనం గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు.


కలెక్టర్‌కు గ్రంథాన్ని అందజేసి సత్కరిస్తున్న పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య.

పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య మాట్లాడుతూ..... నిజాం కాలంలో 80 సంవత్సరాల కిందట వెలసిన సారస్వత పరిషత్తు తెలుగు భాషా పరిరక్షణకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, భాషా సాహిత్యాలు కళలు మొదలైన అంశాలపై సమగ్ర గ్రంథాలను వెలువరిస్తుందని, ఇప్పటికీ 16 జిల్లాలు పూర్తయ్యాయని వివరించారు. ఈ గ్రంథాన్ని రూపొందించడంలో పరిషత్తుకు తోడ్పడిన అవధాని అంజయ్య ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి పై ఆశువుగా పద్యాన్ని ఆలపించారు.

# యువకులు క్రీడలలో రాణించాలి

**● క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో రాకంచెర్ల గ్రామ మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువకులు క్రీడలలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

**అనంతరం ఆటో యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం**

చెన్గోముల్ నుండి మన్నెగూడ వరకు వెళ్లే రోడ్డు బాగు చేయాలని ఆటో యూనియన్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, యాదయ్య, శ్రీకాంత్, జాఫ్ఫార్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి మన్నెగూడ కు వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతం నుండి మన్నెగూడ కు వెళ్లే ప్రధాన రోడ్డు కావడంతో రోడ్డు అంతా


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.

గుంతల మయంగ ఉండి రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపీపీ భగవాన్ దాస్, నాయకులు అజీమ్ పటేల్, సోమనుగుర్తి, శ్రీనివాస్, అంబటి రాజు, లింగప్ప, యాదగిరి గౌడ్, వివిధ గ్రామాల క్రికెట్ జట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు**


విలేకరులతో మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 5): సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్ హెచ్చరించారు. సోమవారం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అన్నారు. బీఆర్‌ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలు బయటపడుతుండంతో ఓర్వలేక ఇలాంటి అనుచిత వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇక ముందు ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, భాస్కర్, సాయిలు, రామక్రిష్ణ, శ్రీకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**● మేడ్చల్ జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి**
**● ప్రజావాణి కార్యక్రమానికి 150 అర్జీలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్(ఫిబ్రవరి,05):ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150 అర్జీ లను స్వీకరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి లా ఆఫీసర్ చంద్రావతి మాట్లాడుతూ... అర్జీలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు తమ మీటర్లకు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలి

**● వికారాబాద్ ఎఈ పూర్ణచందర్‌రావు**

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి05)ఃవిద్యుత్ వినియోగదారులు గృహాలకు,వాణిజ్య సముదాయాలు కు తమ ఎలక్ట్రికల్ మీటర్ కు ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలని వికారాబాద్ ఎఈ పూర్ణచందర్‌రావు సూచించారు.వినియోగదారులు తమ యొక్క ఫోన్ నంబర్ ను తమ వద్దకు వచ్చిన బిల్ రీడర్ చెప్పటం కానీ, లేనిపక్షంలో టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ వెబ్ సైట్‌లో https://tssouthempower.com/updatemobilenumber లింక్ ద్వారా అప్డేట్ చేసుకోవాలని సూచించారు.వినియోగదారులు ఫోన్ నెంబర్ ను లింక్ చెయ్యటం ద్వారా ఎలక్ట్రికల్ బిల్లు ఎప్పటికి అప్పుడు మీకు మెసేజ్ వస్తుందన్నారు.ఎప్పుడైనా షెడ్యూల్ పవర్ కట్స్ ఉన్నప్పుడు వినియోగదారులకు ముందుగా ఈ టైం నుండి ఈ టైం వరకు పవర్ కట్ ఉంటుంది అని మెసేజ్ వస్తుందని ఆయన తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః విద్యుత్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కరెంటు ఎస్ఐ మధుసూదనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు మండలం ఉదండాపూర్ గ్రామానికి చెందిన మృతుడు గువ్వల రాములు తండ్రి సాయప్ప (57) వృత్తి వ్యవసాయం సోమవారం ఉదయం అందాల ఎనిమిది జొన్న పంటను తన పొలంలో చూడడానికి వెళ్లగా పక్కనే ఉన్న వదిన శంకరమ్మ పొలాన్ని మైసమ్మ తాండకు చెందిన రాందాస్ అలియాస్ రామిశెట్టికి కౌలుకు పొలం చేస్తూ కులం చుట్టూ ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ వైర్లను అమర్చి పెట్టడంతో ఒత్తుడు రామప్ప తన కొడుకుతో పొలం పనులు నిమిత్తమై పూలంలో పనిచేస్తుండగా పక్కనే ఉండ కరెంట్ వైర్ కాలుకు తగిల శాఖకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కొడుకు ఫిర్యాదు మేరకు రాందాస్ అలియాస్ రామిశెట్టి పై కేసు నమోదు చేసిన యేసయ్య మధుసూదనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## తమను అవమాన పరిచిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

**● బీఆర్‌ఎస్ సీనియర్‌నాయకులు బి. కృష్ణయ్య**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05)ః తమను కులం పేరుతో దూషించి వందలాది మందిలో అమమాన పర్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ నెల 02న జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో తమను అవమానపర్చిన మండల ఎబ్బానుర్ మాజీ సర్పంచ్ శ్రీశికాంత్ రెడ్డి పైన, మర్పల్లి మండల రావులపల్లీ గ్రామానికి చెద్దిన శ్రీకాంత్ రెడ్డి పైన, వారి అనుచరుల పైన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే వారిని అరెస్ట్ చేసి, రిమాండ్ చేయాలన్నారు. వికారాబాద్ పోలీసుస్టేషన్ లో వారిపై పిర్యాదు చేసి నాలుగు రోజులు గడుస్తున్న నేటికి పోలీస్‌లు కేసు నమోదు చేయక పోవడం దారుణమన్నారు. కేసు నమోదు చేయడంలో పోలీస్‌ల నిర్లక్షం తగదన్నారు అని ఇప్పటికైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారిని వెంటనే అరెస్ట్ చేయక పోతే వికారాబాద్ పట్టణంలోని అంబెడ్కేర్ విగ్రహం ముందు ఆమరణ నిరాహార దీక్షకు కూసుంటానని హెచ్చరించారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌ని, మరియు తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసి పిర్యాదు చేస్తాన తెలిపారు. అలాగే జిల్లాలోని దళిత సంఘాల నాయకుల చే జిల్లా ఎస్పి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఇంటి పన్ను రసీదు ఇవ్వకుండా కాలయాపన

**కమిషనర్‌కు ఫిర్యాదు**

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 05):ఇంటి పన్ను వసూలు చేసి రసీదు ఇవ్వని ఘట్‌కేసర్ మున్సిపల్ సిబ్బందిపై మున్సిపల్ కమిషనర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన బాల నరసింహ బైపాస్ రోడ్డు లోని తన ప్లాటులో నిర్మించుకున్న ఇంటికి సంబంధించిన పన్ను నగదు రూ, 48,500 మున్సిపల్ కార్యాలయంలో గతేడాది జులై లో సిబ్బందికి ఇవ్వగా రసీదు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తనకు రసీదు అందజేసి న్యాయం చేయాలని కమిషనర్ ను ఆయన కోరారు.